ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Gram: "BHOOMI"
Phone: Editorial—72127
Office Three Lines—72126
Regd. No. H/SD-61
ఉదయం •
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి
క్యాబినెట్ 249 సెం. మీ. వరకు సెం. మీ. 14
సంస్థాన్లు 250 సెం. మీ. 12 నెలలకు 3.30
కంపెనీ డెబంచర్లు, కోర్టు నోటీసులు 6.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.
స్టాల్స్, క్యాబినెట్
సంస్థాన్లు 180 స్టాల్స్ 12 నెలలు 27.50
(పరకాల 30% అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

113322

సంపుటి · 15 సంచిక 93 • సికిందరాబాద్ 3—1—1975 శుక్రవారం • 4 పేజీలు : 18 పైసలు

1975-76 రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడి 145 కోట్లుగా నిర్ణయమయే సూచన

ప్లానింగ్ కమిషన్‌తో ఈ నెల చర్చలు జరగనున్నట్టు ఆర్థిక మంత్రి పిడతల రంగారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 2

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రతిపాదనల ముసాయిదా ప్రకారం 1975-76 వ సంవత్సర రాష్ట్ర ప్రణాళికకు 189 కోట్ల 84 లక్షల రూపాయల పెట్టుబడి అవసరం కాగా, ప్రణాళికా సంఘ సలహాదారు 145 కోట్ల 19 లక్షల రూపాయల మేరకే సిఫార్సు చేసారు.

ఆర్థిక మంత్రి పి. రంగారెడ్డి నేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ పై వివరాలు తెలిపారు.

అయితే, విద్యుత్శక్తి రంగంలో 38 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయ పరిమితితో కూడిన అదనపు పథకాలను ప్రణాళిక సంఘ సలహాదారు సిఫార్సు చేసారని ఆయనతెప్పారుఅయితే ప్రణాళికాసంఘంతో ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి చర్చలు జరిపిన మీదట కానీ ఈవిషయంస్పష్టంకాదు ఈ నెల 20 వ తేదీన ఆ చర్చలు జరగవచ్చు.

189 కోట్ల 84 లక్షల రూపాయల మేర పెట్టుబడి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు [illegible] సమర్పించిందని ఆర్థిక మంత్రి తెప్పారు. వర్తమాన సంవత్సరంలో నమోదించిన ప్రణాళికా పెట్టుబడి 142 కోట్ల 33 లక్షల రూపాయల మేర ఉన్నది.

ప్రణాళిక సంఘం గతనెల అధికారుల స్థాయిలో చర్చలు జరిపి, రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించింది. లభ్యమయే వనరుల మేర 1975-76 వ సంవత్సర ప్రణాళికా పెట్టుబడులను నిర్ణయించాలని ప్రణాళికా సంఘసలహాదారు భావించారు. ఆ వనరులు 181కోట్ల 86లక్షల రూపాయలమేర ఉండగలవని అంచనా వేసారు.

ఆ దశలో వనరుల సమీకరణకు ప్రభుత్వం అంగీకరించే పక్షంలోనే ఆ పెట్టుబడి పెంచడానికి ప్రణాళిక సంఘ సలహాదారు సుముఖత ప్రకటించారు వర్తమాన సంవత్సర పెట్టుబడికంటె 1975-76వ సంవత్సర ప్రణాళిక పెట్టుబడి తక్కువగా ఉన్నదే. ఆ విధంగా అయితే వివిధ రంగాలకు కేటాయింపులు నిర్ణయించడం అసాధ్యమయేది. కాబట్టి వ్యయం రాబడి చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగే వనరుల ద్వారా మరి 15కోట్ల రూపాయలు సమకూర్చుతోలాలని అంగీకరించడం జరిగింది దాని ప్రకారం, ప్రణాళిక సంఘ సలహాదారు 146 కోట్ల 29 లక్షల రూపాయల పెట్టుబడి నిర్ణయించారు. ప్లానింగ్‌కోర్టుకు వేరుగా ఎల్.ఐ.సి ఇచ్చే ఒక కోట్ల 10 లక్షల రూపాయల మొత్తం [illegible] సమర్పించిందని ఆర్థిక మంత్రి తెప్పారు. వర్తమాన సంవత్సరంలో నమోదించిన ప్రణాళిక పెట్టుబడి 142 కోట్ల 33 లక్షల రూపాయల మేర ఉన్నది.

ప్రణాళిక సంగం గతనెల అధికారుల స్థాయిలో చర్చలు జరిపి, రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించింది. లభ్యమయే వనరుల మేర 1975-76 వ సంవత్సర ప్రణాళికా పెట్టుబడులను నిర్ణయించాలని ప్రణాళికా సంఘసలహాదారు భావించారు. ఆ వనరులు 181కోట్ల 86లక్షల రూపాయలమేర ఉండగలవని అంచనా వేసారు.

ఆ దశలో వనరుల సమీకరణకు ప్రభుత్వం అంగీకరించే పక్షంలోనే ఆ

కేంద్రమంత్రి పాయ్ శాఖలలో మార్పు

న్యూఢిల్లీ, జనవరి 2 (పి.టి.ఐ)

కేంద్రమంత్రి డి.ఎ. పాయ్‌కి పరిశ్రమలు పౌరసరఫరాలశాఖల నూ తమే పంపుతూ ప్రస్తుతం ఆయన నిర్వహిస్తున్న విజ్ఞాన సాంకేతికశాస్త్ర వ్యవహారాలశాఖను ప్రధాని ఇందిరాగాంధీ స్వీకరించారు.

ప్రణాళికాశాఖవేరొక అశాఖంగా కూడా ఇక ప్రధాని నిర్వహిస్తారు.

ప్రధాని సలహాపై ఆ మార్పులు చేస్తూ రాష్ట్రపతి వక్రీకరిస్తూ నేడు ఒక పత్రిక్షా జారీచేసారు.

ప్రణాళికా సంఘం డిప్యూటీ చైర్మన్ పదవి హక్సర్ చేపట్టే సూచన

న్యూఢిల్లీ, జనవరి 2 (పి.టి.ఐ)

[illegible] ప్రణాళికా సంగం డిప్యూటీ చైర్మన్ శ్రీ ఎమ్.ఎన్ హక్సర్ తమ పదవులకు రాజీనామా చేయడంతో ప్రణాళిక సంగాన్ని త్వరలో పునర్వ్యవస్థీకరించే మాటలు కానవస్తున్నాయి.

ప్రధానికి ముఖ్య కార్యదర్శిగా పని చేసిన శ్రీ పి.ఎన్. హక్సర్‌ను శ్రీ ధార్ స్థానే ప్రణాళిక సంగం డిప్యూటీ చైర్మన్‌గా నియమిస్తారని తెలుస్తున్నది.

త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రకటన వెలువడవచ్చు.

ఈ ప్రణాళిక సంగంలో శ్రీ వి.వి. గిరిపదవి శాశ్వతంగా మిగిలిన బాధ్యతలు పౌరసరఫరాల సుఖమయ దక్షవర్తి, శ్రీ వి. శివ మన్ మాత్రమే.

సమస్తిపూర్ వద్ద బాంబు ప్రేలి రైల్వే మంత్రి ప్రభృతులకు గాయాలు

పాట్నా, జనవరి 2 (పి.టి.ఐ)

సమస్తిపూర్-ముజఫర్‌పూర్ బ్రాంచ్‌లైను రైలు మార్గానికి సమస్తిపూర్ రైల్వేస్టేషన్ వద్ద నేడు ప్రారంభోత్సవం జరపనున్న సందర్భంలో బాంబు పేలిన పలితంగా రైల్వే మంత్రి ఎల్. ఎన్. మిశ్రా గాయపడ్డారు

శ్రీ మిశ్రా వేదికపై నుండి కిందికి దిగుతుండగా సందర్శించిన ఆ పేలుడులో మరి 22 మంది కూడా గాయపడ్డారు

శ్రీ మిశ్రా తొడపై గాయాలు తగిలాయని అధికార వర్గాలవారు చెప్పారు.

గాయపడిన వారిలో ఆరుగురి పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు తెలిసింది.

రైల్వే మంత్రి సోదరుడైన వీహార్ కృషిపాయ శాఖ మంత్రి జగన్నాథమిశ్రా కూడా గాయపడ్డారు

గాయపడిన వారిలో ఇద్దరు పార్లమెంటు సభ్యులు. ఇద్దరు విధాన పరిషత్ సభ్యులు, ఇద్దరు విధాన సభ్యులూ వున్నారు.

వెంటనే వారికి చికిత్స జరిగిందనీ, శ్రీ మిశ్రా ప్రత్యేక రైలులో పాట్నా నుండి వెళ్ళారనీ వీహార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు.

ఈ సందర్భంగా పోలీసులు 20మందిని అరెస్టు చేసారు.

ఆ సంఘటన వల్ల బ్రాడ్‌గేజ్ రైలు మార్గానికి లాంఛనప్రాయంగా రైల్వే మంత్రి ప్రారంభోత్సవం జరిపే కార్యక్రమం వాయిదాపడింది. ఆ సంగటనలో ఒక పోలీసు అధికారి కూడా గాయపడ్డారు. ఖగారియా రైల్వే జనరల్ మేనేజర్ దోప్డా కూడా గాయపడ్డట్టు సమాచారం అందింది.

ప్రకటనానంతరం పూజచేయడంకోసం శ్రీ మిశ్రా వేదిక దగ్గరుండగా ఆ పేలుడు సంభవించినదని అధికార వర్గాల వారు తెలిపారు

సమగ్ర దర్యాప్తునకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఆ సంగటనపై సమగ్ర దర్యాప్తు జరిపించి, దోషులకు కఠినశిక్ష విధించాలని రైల్వేశాఖ ఉపమంత్రి బూటా సింగ్ కోరారు

ఆ విధంగా జరగకపోతే రాజకీయ వాయకులు, కార్యకర్తలు ఇక తీవ్ర పరిస్థితి ఎదుర్కొనవలసి వస్తుందని ఆయన అన్నారు.

బీహార్ ముఖ్యమంత్రి పాసీస్థితుడు ప్రజలేంటాయనడానికి అది నిదర్శనమని ఆయన అన్నారు.

కెరో విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

కెరో, జనవరి 2 (ఎ.ఎఫ్.పి)

"స్వాతంత్ర్యం", "ప్రజాస్వామ్యం" అని నినాదాలుచేస్తూ పురవీధులలో ఊరేగింపుగా తిరిగిన విద్యార్థులపై కెరో పోలీసులు నేడు బాష్పవాయువు ప్రయోగించారు.

దాదాపు సహస్రాధిక విద్యార్థులు తరువాత మళ్ళీ నిన్న తొలిసారిగా కార్మికులు ఇక్కడ నిరసన ప్రదర్శనలు జరిపారు. నేడు విద్యార్థులు జరిగింపుతీయడంతో పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి వారిని చెదరగొట్టారు.

గంటసేపు నోటిపై పడుకొని పేపరు చదివిన అద్భుత వ్యక్తి

కరీంనగర్, జనవరి 2 (పి.టి.ఐ)

శ్రీ పిల్లుగసుందరం అనే ఒక ప్రభుత్వోద్యోగి నిన్న ఇక్కడి ఒక రోడ్డులోని నిలువు గంటసేపు కదలకుండా వెల్లకిలా పడుకొని పేపరు చదువుతూ తన అద్భుత శక్తిని ప్రదర్శించారు

అక్కడ ఆ దృశ్యాన్ని ప్రజలు ఆసక్తితో వీక్షించారు

ఈ ప్రదర్శనం అనంతరం ఆయన ఒక ప్రకటన చేస్తూ శ్వాసలో తాను నీటిపై నడిచి వెళ్ళి తన అద్భుత శక్తిని ప్రదర్శించదలచినట్లు తెలియజేశారు.

ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 2

ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టి ఆయన పతీమణి మంగళూరువెళ్ళే దారిలో నేడు ఇక్కడి రెండు గంటలపేపు ఆగారు

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ అనూ బాయిదేశాయి ముఖ్యమంత్రి శ్రీజె. వెంగళరావు ఆయన మంత్రివర్గ అమాత్యులు, అధికారులు, అధికారి సిబ్బంది శ్రీ జెట్టి దంపతులకు హార్దిక స్వాగతం చెప్పారు.

నగరంలో నివసిస్తున్న బంధువులు కన్నడిగులు విమానాశ్రయంవద్ద శ్రీ జెట్టికి పుష్పమాలాలంకృతుల్ని చేసారు.

లింగాయత్‌స్వామి చిన్నమల్లేశ్వరస్వామి విమానాశ్రయంలో కన్నడిగులు శ్రీ జెట్టి

గవర్నర్ శ్రీ అనూబాయిదేశాయి, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పత్నులు ఆయనకు స్వాగతం చెప్పినప్పటిదృశ్యం

ఎమర్జెన్సీ ముగ్గురు మధ్యప్రదేశ్ ఉన్నతాధికారుల మృతి

లక్నో, జనవరి 2 (పి.టి.ఐ)

భోపాల్ నుండి లక్నో వెళుతున్న మధ్యప్రదేశ్ ప్రభుత్వ విమానం నేడు బాయ్ బరేలీ జిల్లాలోని అహెవన్ గ్రామం సమీపాన కూలిపోయిన పలితంగా పైలట్‌తో సహా దానిలో ఉన్న మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా ముగ్గురు మృతి చెందారు.

ఆ విమానంలో ప్రయాణం చేస్తున్నది ఆ నలుగురే.

మృతి చెందినవారు. మధ్యప్రదేశ్ హోంశాఖ కార్యదర్శి హెచ్. సి. రాయ్, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ కె. ఎల్. దేవన్, రెవెన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి బి. జి. జోషి, పైలట్ కెప్టెన్ బెర్నీ, సోహ్నా.

నేడు మధ్యాహ్నం 12.30 గంటలకు ఆ విమానంలో సంబంధాలు తెగిపోయాయి ఆ తరువాత కొద్ది సేపటికే విమానం కూలిపోయి ఉంటుందని భావిస్తున్నారు అంతకు ముందు, ఏమీ తనిపించడం లేదని ఆ విమానంనుండి సమాచారం అందింది.

గంగానది ఒడ్డున విమానం కూలిన పోటలో కాలిపోయిన మృతదేహాలు పడి ఉన్నాయి

లక్నోలో నేడు జరిగే ఒక సమావేశానికి వారు హాజరుకావలసిఉన్నది

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి హెచ్. ఎన్. బహుగుణ మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి పి. సి. సేఠీ ఆ ప్రమాదంపట్ల తీవ్ర విచారం వ్యక్తంచేశారు ఆ వార్తలని దిగ్భ్రాంతులకలిగించాయి అన్నారు

నాసిరకం ఎరువులను పంజాబ్‌లో మోసంతో అమ్ముతున్నముఠా పైకెగు

పాటియాలా, జనవరి 2 (పి.టి.ఐ)

పొంగాయిలో తాజాగా నకిలీ ఫ్యాక్టరీలో మోసంతో ఉత్పత్తి చేసిన నాసిరకం ఎరువులను పంజాబ్‌కు తరలించి విక్రయించిన ముఠా దిగుమతి చేసుకున్న ఎరువులని నమ్మించి అమ్ముతున్నట్టు సి.బి.ఐ అధికారులు కేంద్ర ఆహార సంస్థ మాజీ ఉన్నతాధికారి శ్రీ డి. మురారి మరి 11 మందిపై ఇక్కడి ప్రత్యేక మెజిస్ట్రేట్ కోర్టులో కేసు పెట్టారు

ఈ మోసపు వ్యాపారంతో వారు 10 లక్షల రూపాయలకు పైగా సంపాదించారు అగోపించారు

నిందితులలో ఇద్దరు సమోసా మహిళలు ఉన్నారు. వారిలో ఒకరు గర్భవతి. మరొకరు గ్యాస్ట్రిటిస్ వ్యాధితో బాధపడుతూ ఆ మోసం చేస్తున్నట్టు అప్రూవర్ తెలియజేశారు.

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుండి చమురు సరఫరా ఎక్కువకాలం పైచర్చలు

ఉభయదేశాలమధ్య సాంస్కృతిక ఒప్పందం నేడు ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, జనవరి 2 (పి.టి.ఐ)

భారత, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్య రేపు సాంస్కృతిక ఒప్పందం కుదరనున్నది.

ఉభయదేశాల ప్రతినిధులు రేపు దానిపై సంతకాలు చేస్తారు. ఉభయ దేశాల మధ్య ఆర్థిక సాంకేతిక సహకారానికై సంయుక్త కమిషన్ ఏర్పాటుకు కూడా అంగీకారం కుదిరినట్టు తెలుస్తున్నది

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ జయద్ [illegible] మంత్రి వజన్ దర్శనంలో [illegible] దేశాల ప్రాంతాన్ని [illegible]

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ జయద్ [illegible] మంత్రి వజన్ దర్శనంలో [illegible] దేశాల ప్రాంతాన్ని [illegible]

పోర్చుగల్‌తో వాణిజ్యంపై నిషేధం రద్దు

న్యూఢిల్లీ, జనవరి 2 (పి.టి.ఐ)

పోర్చుగల్‌తో దౌత్యసంబంధాలు పునరుద్ధరించుకోవాలని నిరయించిన తరువాత 12 గంటలలోపే పోర్చుగల్‌తో వాణిజ్యంపై కల ఆంక్షలను రద్దుచేసినా భారత ప్రభుత్వం నిన్న ఉత్తర్వు జారీచేసింది.

పోర్చుగీస్ విదేశాంగ మంత్రి సోరెస్‌తో పాటు మనదేశం సందర్శించిన పోర్చుగీస్ ప్రతినిధివర్గం తిప్పినదాని ప్రకారం భారతీయ పరిస్థితులకు అనుగుణంగా తీసికొనవలసిన చర్యలు, రసాయనాలు మొదలైన వాటిని ఆదేశంలో బాగా గిరాకీ పుంజుకున్నట్టు

15వ శతాబ్దంలో మనదేశంతో వాణిజ్య సంబంధాలు నెలకొల్పుతున్న దేశం పోర్చుగల్.

అధికార ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 2 (పిటిఐ)

మనదేశంలో అర్థిక మాంద్యానికి అవకాశమేలేదని, మాంద్యం వస్తుందనేవి కొందరు నేతలు అతిశయోక్తితో కూడినవనీనేరు ఒక అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థలో అమితమైన పొటల్యం వచ్చింది అత్యున్నత పారిశ్రామిక వ్యవసాయక దేశంలోనే మాంద్యం వెంటనే అవకాశం ఉంటుందనీ, మన దేశం ఇంకా పారిశ్రామికంగా అభివృద్ధి చెందే దశలోనే ఉన్నదనీ, జాతీయోత్పత్తి కార్మికులలో అత్యధిక భాగం ఇంకా వ్యవసాయరంగంపైనే ఆధారపడి ఉన్నాయనీ ఆ ప్రకటనలో వివరించారు.

భూకంపం వల్ల కారకోరమ్ రహదారి ధ్వంసం

[illegible] (పాకిస్థాన్) [illegible] ఉత్తర పాకిస్థాన్‌లో గత శనివారం సంభవించిన భూకంపం పలితంగా పాకిస్థాన్, చైనాల మధ్య స్నేహ సంబంధాలకు చిహ్నంగా ఉన్న కారకోరమ్ రహదారి అంతా దెబ్బతిన్నదై పోయింది

పాకిస్థాన్‌లో భూకంప బాధితుల సహాయార్థం అవిరామ కృషి ఒడరేస్తున్నట్టు సమాచార అధ్యక్షుడు కె.కె. రూపాయల విరాళం ప్రకటించారు.

ఆఫ్ఘనిస్థాన్ ప్రధానిని కూలదోయుటానికి కుట్ర

పాకిస్థాన్‌పై దావూద్ ఆరోపణ

న్యూఢిల్లీ, జనవరి 2 (పి.టి.ఐ)

ఆఫ్ఘనిస్థాన్‌లో విప్లవాత్మకంగా ఏర్పడిన రిపబ్లిక్ ప్రభుత్వాన్ని కూలదోయాలని పాకిస్థాన్ ప్రభుత్వం అనేకంగా యత్నాలు చేస్తున్నదని ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం పాకిస్థాన్‌ను నిందించింది.

గతవారం ఆఫ్ఘనిస్థాన్ అధ్యక్షుడు మహమ్మద్ దావూద్ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుర్ట్ వాల్డ్‌హైమ్‌కు ఒక లేఖ పంపుతూతమ ప్రభుత్వాన్ని కూలదోయాలని ప్రయత్నిస్తున్న దోషులు కొందరు [illegible] లభించిన లేఖను పాకిస్థాన్ సమాధానం ఇవ్వగా అందుకుమరింత పేలవంగా ఆఫ్ఘనిస్థాన్ జవాబిచ్చింది.

గత అక్టోబర్ 4 న పాకిస్థాన్ ప్రధాన కార్యదర్శికి పంపిన లేఖకు సమాధానమిస్తూ ప్రెసిడెంట్ దావూద్ రాశారు.

ఆఫ్ఘనిస్థాన్‌లోని తాజా పరిస్థితులపై అంతర్జాతీయ సమాజం దర్యాప్తు జరపాలని ఆఫ్ఘనిస్థాన్ ప్రజాస్వామ్యయోధులు కోరుతున్న కోరికకు ప్రెసిడెంట్ దావూద్ మద్దతు ప్రకటించారు గత నెల 26వ ఆఫ్ఘనిస్థాన్ సమితి పంపిన లేఖకు పాకిస్థాన్ సమాధానం ఇవ్వగా అందుకుమరింత పేలవంగా ఆఫ్ఘనిస్థాన్ జవాబిచ్చింది.

టీడీఆకు వ్యాపారస్తులకు

ది ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ హైదరాబాద్ వారి సర్వసభ్య సమావేశము తేది 6-1-75వ తేదియందు 9 నుండి 12 గం. వరకూ మరియు మధ్యాహ్నం 2.30 నుండి 5 గం వరకు ఆంధ్ర సారస్వత పరిషత్ అడిటోరియం కొత్తగుడి రోడ్ హైదరాబాద్ (1979లో సమావేశము జరిపిన హాల్యులో జరుపబడును 1975 టీడీ ఆకు టెండర్ విషయము సమాలోచన జరుపబడును) మొత్తం సభ్యులు హాజరవవలెనని కోరుచున్నాము.

సెక్రటరీ
ది ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ కాంట్రాక్టర్స్
అసోసియేషన్
హైదరాబాద్.

(Khan & Sons)

పంచాంగం

శుక్రవారం-జనవరి 8

స్వస్తిశ్రీ శాలివాహన శకాబ్దము నందనామ సంవత్సర మార్గశిర కృష్ణ షష్ఠి మధ్యాహ్నం గం. 3-23 నిం॥ వరకు తదుపరి సప్తమి పుష్య ఉదయం గం. 8-19నిం॥ వరకు తర్వాత ఉత్తర. వర్జ్యం మధ్యాహ్నం గం 3-04 నిం॥నుండి గం. 4-34 నిం॥ వరకు.

ఉదయ సుధ్యాహ్న సమయములు. ఏ కార్యక్రమములకూ శుభము కాదు

పయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములూ, గృహ ప్రవేశాదులు మాత్రము శుభ ఫలితములు నీయజాలవు.

మధ్యాహ్న సాయంసమయములు క్రీడా రంగ సంబంధ విషయములకు, బహిరంగ సభలకూ శుభము

వ్యాపారరంగము- వెండి బంగారములు కొనుట. స్థిర యత్నధనముగా నుండును. నూనెలు, నూనెగింజలు, ధర తగ్గును. పత్తి, జనపనార, ధర హెచ్చును.

ఆంధ్రభూమి

శుక్రవారం, జనవరి 3

ఆదర్శ ప్రణాళిక

ప్రపంచవర్తమాన ప్రణాళికలున్నదా? లేదా? అమాటకొస్తే అసలు ప్లానింగ్ కమిషన్ అనేది ఉన్నదా లేదా? ప్లానింగ్‌కమిషన్ అనేది చూడగా నేతిబీరకాయవలె తోస్తున్నది. అంతా పీచేతప్ప నెయ్యిమాత్రం శూన్యం. కొంత కాలం క్రితం చిన్న సైజు తుపాను సృష్టించి పదవికి రాజీనామా చేసిన ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ బి యస్. మిన్హాస్ స్థానం ఇప్పటికి ఖాళీగానే ఉండిపోయింది, మరో ఇద్దరు ప్లానింగ్‌కమిషన్‌సభ్యులు డాక్టర్ ఎం. ఎస్ పాతక్, డాక్టర్ ఎస్. చక్రవర్తి పదవులు త్యజించబోతున్నారు. ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ డి. పి ధర్ మాస్కోలో రాయబారి పదవిని నెలబట్టడానికి మంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు. ప్రణాళికా శాఖ ఉపమంత్రి శ్రీ మోహన్‌ధారియాను మరో మంత్రిత్వ శాఖకు బదలీ చేశారు. పోతే యోజనా భవన్, దానిలో అధికారుల సైన్యం ఉన్నదికాని కమిషన్ ఎత్కడుదీ? దానిలో పునర్వ్యవస్థీకరణ జరుగుతున్నట్టు తోస్తున్నది. ఈ నెలాఖరులోగా ఆ పని పూర్తికావచ్చు.

మంచిదే. త్వరలోనే కమిషన్ సంపూర్ణరూపాన్ని పొందుతుందనిఅనుకుందాం శ్రీ పి ఎన్. హక్సర్ ఉపాధ్యక్షపదవిని చేబట్టబోతున్నారు. ఆయన జాగ్రత్తక పురుషుడు. అందులో సందేహంలేదు. కాని ఆయనైనా చేయగలిగిందేముంది? కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వనరులు చాలా క్లిష్టస్థితిలో ఉన్నాయి. ధరల పరిస్థితి ఎంతో ఇరకాటంగా ఉన్నది. ద్రవ్యోల్బణం ఒత్తిడి అనుక్షణం పెరిగిపోతున్నది. ఆర్థిక సర్దుబాట్లకు వెసులుబాటు అతిస్వల్పం. ప్రభుత్వరంగంపై పెట్టుబడిని గత సంవత్సరపు స్థాయిలో అంటే 4844 కోట్ల మేర కొనసాగించడానికి కూడా కేంద్రం మరో 870 కోట్లు అదనపు మొత్తాన్ని సమకూర్చవలసి వుంటుంది. కారణం ధరలు ఈ మధ్యకాలంలో 20 శాతం మేర పెరిగాయి. ఈ మొత్తానికి కరువు భత్యం బాకీలు కింద కేంద్రం తన ఉద్యోగులకు చెల్లించవలసి ఉన్న మొత్తాన్ని కూడా కూడితే వెరసి 1800 కోట్లకు పెరుగుతుంది. అంటే ప్రణాళిక ఆరంభంలోనే చతికిలబడి పోయిందన్నమాట. అయినా ప్రణాళికను అమలు పరుస్తామని గంభీరోపన్యాసాలు చేస్తూనే ఉన్నారు. ఆర్థిక మంత్రిత్వశాఖ ఒక విషయాన్ని స్పష్టంచేసింది 1974-75లో ఇచ్చిన 4500కోట్ల రూపాయలను ఈసారి సర్దుబాటుచేయగలిగితే అదే గొప్ప. సమకూర్చగలిగే డబ్బు పరిమాణం అది అయితే ధరలు పెరిగిన దృష్ట్యా దాని నిజమైన విలువ ఇంకా తగ్గుతుంది. వర్తమాన ఆర్థిక సంవత్సరాంతం వరకు ధరలు పెరగకుండా ఉంటాయని అనుకున్నా పెట్టుబడిలో 15 నుండి 20 శాతం వరకుతరుగు ఏర్పడిందని అనుకోవాలి. అంటే పెట్టుబడి ఈ విధంగా తగ్గిపోవడం ఇది వరుసగా మూడవసారి. నాలుగవ ప్రణాళిక చివరి సంవత్సరంలో పెట్టుబడి 14 శాతం తగ్గిపోయింది. 1974-75లో పెట్టుబడి మొత్తం ధరరూపేణా 12 శాతం పెరిగినా ధరల పెరుగుదల 40 శాతం మేర ఉన్నందున అది అక్కడి కక్కడికి సరిపోయింది. 1975-76లో ఇది 1965-66 స్థాయికి అంటే దశాబ్దం క్రితపు స్థాయికి దిగజారబోతున్నది. దీని పరిణామాలు ఎలా ఉంటాయో ఊహించుకోవచ్చు.

వార్షిక ప్రణాళికలు అట్టా ఎదుగూ పొదుగూ లేకుండా జరిగిపోతున్నాయి. ప్రభుత్వం మిగిలిపోయిన పథకాలకు మాత్రమే సొమ్ము కేటాయిస్తున్నది. దీన్ని ప్లానింగ్ అనుకోవాలనుకుంటే అనుకోవచ్చు కాని దీనివల్ల ప్రయోజనమేమి? ఈ స్థితి కొనసాగితే [illegible] అసంపూర్ణమైన ప్రణాళికలు శాశ్వతంగా ఉండిపోతాయి. ప్రభుత్వం అశక్తతవల్ల జరుగుతున్న నష్టం ఎంతమేరఉన్నదో ప్లానింగ్ కమిషన్ వర్తమాన వార్షిక ప్రణాళికను సమీక్షించినప్పుడు బయటపడుతుంది. ఎత్తుగడలోని ఈ అవకతవకల వల్ల ప్రణాళికకు సెలవుఇచ్చినట్టయింది. ప్రణాళికా కర్తలకు అవిషయం తెలుసు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకుకూడా తెలుసు అందుకే ప్లానింగ్ కమిషన్‌లో మిగిలిఉన్న సభ్యులు, మంత్రిత్వ శాఖలు ఎన్ని సమావేశ పరంపరలు జరిపినా, ఎన్ని వర్చులు సాగించినా ఆర్థిక లక్ష్యాల గురించికాని, భౌతికలక్ష్యాల గురించికాని ఎటూ నిర్ణయంతీసుకోలేక పోతున్నారు. కారణం వనరులగురించి కనీసం అంచనా రూపంగానైనా ఏమీ తెలియక పోవడమే

కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి ఉద్యోగుల కరువుభత్యాన్ని పెంచవద్దని సలహా [illegible]న్నది. కరువుభత్యం బాకీలు [illegible]పరితంగా పెరిగిపోయినందునవాటి చెల్లింపును ఏదో విధంగా నిలిపివేయునట్టయితే అభివృద్ధిని పథకాలకు నిధులు లభించడం దుర్లభమై పోతుందని కమిషన్ హెచ్చరిక. ఉద్యోగులఒత్తిడికి ప్రభుత్వం లొంగిపోయిందంటే ద్రవ్యోల్బణం మితిమీరిపోయి ప్రభుత్వరంగంలో ఈ కొద్దిపాటి అభివృద్ధి ప్రణాళికలుకూడా అమలు జరగనిస్థితి ఏర్పడగలదని బెదరింపు కావచ్చు. కాని ప్రభుత్వం తన ఉద్యోగుల కోర్కెలను కాదనగలదా? అందులోనూ ఆర్థిక ఎన్నికలగురించి ఆలోచిస్తున్న సమయంలో- ఇదివరకే ఎన్నో కిస్తులు బాకీపడ్డాయి. రానున్న 12 నెలల కాలంలో బాకీలు మరింత పెరుగుతాయి. ధరలను అదుపులో పెట్టడం ఇష్టంలేని ప్రభుత్వం వికరవేతనాలు కల వర్గానికి న్యాయంగా రావలసినదాన్ని ఎంతకాలం బిగబట్టగలుగుతుంది? వేతనాల సంబంధ కరువుభత్యం సంబంధ అనేవి ఇక చెల్లవు. ప్లానింగ్ కమిషన్ తన లోపాలను కప్పిపుచ్చుకోవడానికి అతి గడుసుగా ఈ సలహాల నిస్తుంది.

రాజకీయరంగంలో పరిస్థితులు కూడా వార్షిక ప్రణాళిక అమలుకు అనుకూలంగాలేవు. ఆకస్మిక ఎన్నిక అంటూ జరిగితే అడుపుల్ల వేసినట్టవుతుంది. మాంద్యం రాగల సూచనలు ఇప్పుడే కనిపిస్తున్నాయి. పరిస్థితి బొత్తిగా విషమించవచ్చు. యదార్థం ఇంత భయంకరంగా ఉంటే మన పాలకులు ఆర్థిక వ్యవస్థ బహ్మాండంగా ఉన్నదని రభీపంటదిగుబడిబాగుంటే కష్టాలు మంచువలె విడిపోతాయని కబుర్లు చెబుతున్నారు. ప్రజలకు నిజాన్ని చెప్పి వారి విశ్వాసం చూరగొని, వారి సహకారాన్ని సంపాదించు ప్లానింగ్ తత్వాన్నే మార్చివేయడానికి బదులు ప్రజలను ఎంత సేపు మభ్యపెడుతూ ఉండడానికేవారు ప్రయత్నిస్తున్నారు.

కోటి లింగ ప్రతిష్ఠకు బాల శివమహారాజ్ సంకల్పం

(ఆంధ్రభూమి పత్రినిధి)

హైదరాబాద్, జనవరి 2

ఇరవై మూడు సంవత్సరాల శ్రీ బాల శివమహారాజ్ కోటిలింగ ప్రతిష్ఠ చేయాలన్న తమ సంకల్పాన్ని నెరవేర్చడానికి పరితపిస్తారు.

114 కుండాలతో రుద్రమహాయాగాలతో యజ్ఞాలు చేశానని జమ్మలమడుగులో 7కు దాంతో యజ్ఞాలు పూర్తి చేసి వచ్చిన తర్వాత కడప నెల్లూరు జిల్లాల మధ్యనున్న పర్వత ప్రాంతంలో కోటి లింగ ప్రతిష్ఠకు పూనుకోగలనని ఆయన చెప్పారు.

గత సంవత్సరం శ్రీశైలంలో యజ్ఞారంభంలో స్వామి తమ యోగశక్తి ప్రభావంతో అగ్నిని సృష్టించారు. ఇదివరకు నగరంలో కూడా దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో యోగశక్తి చేత అగ్నిని సృష్టించి చూపారు

గత వెంకుంఠ ఏకాదశి రోజున న్యూనంకుంట రామాలయంలో వెయ్యి దీపాలతో స్వామికి సమస్త లక్షార్చన క్షేత్రం చేశారు

స్టేషన్ మంత్రి శ్రీ అనుమ వెంకట రెడ్డి, శ్రీ చెనులు, శ్రీ రాధాకృష్ణారెడ్డి శ్రీ రంగస్వామి ప్రభృతులు ఈ అభిషేకాన్ని వంటా పాల్గొన్నారు

శ్రీశైలం సుందర హఠయోగి శ్రీ అప్పకేశ్వరస్వామి కూడా వచ్చి స్వామిని అభిషేకించారు.

భూమిశిస్తు పెంచడంవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి 11 కోట్లు ఆదాయం

ఆర్థికమంత్రి రంగారెడ్డి వివరణ

(ఆంధ్రభూమి పత్రినిధి)

హైదరాబాద్, జనవరి 2

భూమిశిస్తు పెంచడం, వాణిజ్య పంటలపై సెస్సు విధించడంద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంవత్సరం అదనంగా 11కోట రూపాయల ఆదాయంలభించగలదని ఆశిస్తున్నదని ఆర్థికమంత్రి శ్రీ పి రంగారెడ్డి నేడు పత్రికా ప్రతినిధులకు తెల్పారు

పెంచిన భూమిశిస్తు నీటి తీరువద్వారా అదనంగా ఆరుకోట రూపాయలు వాణిజ్య పంటలపై సెస్సు ద్వారా నాలుగు కోట రూపాయలు, నగరంలోని వ్యవసాయేతర భూములపై శిస్తుద్వారా మరి కోటి రూపాయల ఆదాయం ప్రభుత్వానికి లభించగలదని శ్రీ రంగారెడ్డి వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం భూమిశిస్తు రెట్టింపు చేస్తూనూ వాణిజ్య పంటలపై సెస్సు విధిస్తూనూ గల నెలలో రెండు ఆర్డినెన్సులు జారీ చేసినది

పలు విదేశాలలో హెచ్.ఎమ్.టి. పేరుతో ఇతర రిస్టువాచీలఅమ్మకం

బెంగుళూరు, జనవరి 2 (పి.టి.ఐ)

కొన్ని విదేశాలలో హెచ్ ఎమ్ టి డయల్ లోపల వేలికి కట్టుకొనే విధంగా లతో రిస్టు వాచీలను అమ్మకానికి పెట్టినట్టు తెలిసిందని హెచ్.ఎమ్.టి చైర్మన్ డాక్టర్ ఎన్.ఎమ్ పటేల్ నేడిక్కడ అన్నారు.

ఏయే దేశాలు అలా అక్రమ వ్యాపారం చేస్తున్నాయో మాత్రం ఆయన చెప్పలేదు

ఆస్ట్రేలియాలోనూ, న్యూజిలాండులోనూ మాత్రం హెచ్. ఎమ్ టి రిస్టువాచీలపై 10 నుండి 12 శాతం వరకు దిగుమతి సుంకం విధిస్తున్నారని. మిగతా దేశాలలో 40 నుండి 50 శాతం వరకు దిగుమతి సుంకం విధిస్తున్నారని. ఈ సుంకం చాలా హెచ్చుగా ఉండడంవల్ల చాలా విదేశాలలో హెచ్ ఎమ్ టి, రిస్టువాచీల అమ్మకానికి అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు

హెచ్.ఎమ్.టి. తయారుచేసే అత్యాధునిక రిస్టువాచీల ధర మార్కు ఉత్పత్తి వ్యయం పెరగడంవల్ల పెంచవలసి వస్తుందని జనసామాన్యానికి ఉపయోగించే రిస్టువాచీల ధర మాత్రం పెంచే యోచనలేదని ఆయన చెప్పారు.

జర్నలిసేతర సిబ్బంది వేజ్‌బోర్డు ఏర్పాటుకై సమాచార సేకరణ

న్యూఢిల్లీ జనవరి 2 (పి. టి. ఐ.)

జర్నలిసేతర సిబ్బందికి చట్టబద్ధమైన వేజ్‌బోర్డు ఏర్పాటు చేసే విషయాన్ని కార్మిక మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నది.

వేజ్‌బోర్డు ఏర్పాటుకుగాను న్యూఢిల్లీలోని చీఫ్ లేబర్ కమిషనరేట్ ఈ నెల 20వ తేదీలోగా సిబ్బంది సంఘాలు తమ సమాచారం పంపాలని కార్మిక మంత్రిత్వశాఖ కోరింది

(1 సంగం పేరు, చిరునామా 2. తమ స్థేవన్ నంబరు, తేదీ 3. ఏ వార్తాపత్రికకు సంబంధించిన సిబ్బంది సంగమో ఆ పత్రిక పేరు పూర్తి చిరునామాలో సహా 4. 1978 డిసెంబరు 31న తేదీకి వున్న సంగ సభ్యత్వం. 5. ఏ వార్తాపత్రికా సిబ్బంది సంగానికైనా లేక సమాఖ్యకైనా లేక కేంద్ర కార్మిక సంస్థకైనా అనుబంధమై వున్నదా అనే వివరాన్ని తెలపాలి. ఒక వేళ ఆ విధంగా దేనికైనా అనుబంధమై ఉంటే ఆ కేంద్ర సంస్థ లేక సమాఖ్య లేక సంఘం పేరు చిరునామా.

జర్నలిసేతర సిబ్బంది తరపున వేజ్‌బోర్డులో ఇద్దరు ప్రతినిధులను ఎంపిక చేయడానికి ఆ సమాచారం అవసరమైనదని మంత్రిత్వశాఖ తెలిపింది.

తమిళనాడులో ఉభయ కాంగ్రెస్ పార్టీల విలీనీకరణకు గడువు

మదాసు జనవరి 2 (పి టి ఐ)

తమిళనాడులో ఉభయ కాంగ్రెస్‌పార్టీల విలీనీకరణకు గడువు నిర్ణయంవల్ల కూడా అంతగా ఫలితం ఉండకపోవచ్చునని కేంద్రమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం గోపాలపురంలో తమిళనాడు కాంగ్రెస్ మహాసభలో ప్రసంగిస్తూ అన్నారు.

తమిళనాడు పతిపక్షకాంగ్రెసు అధికారకాంగ్రెసులో డిసెంబరు 16నాటికి విలీనంకాని లేకపోతే ఇంకా విలీనీకరణ మాటే ఎత్తడానికి వీల్లేదు అని ఆయన అన్నారు.

తాను ఎప్పుడు ఎవ్వరియం తీసుకోవాలో మరొకరు శాసించడాన్ని శ్రీ కామరాజ్ సహించరని ఆయనకు సన్నిహిత వర్గాలు వారంటున్నారు.

మంత్రి రంగారెడ్డి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

కోట్ల 70 లక్షల రూపాయలు కరవాణా, కమ్యూనికేషన్లకు 15 కోట్ల 86 లక్షల రూపాయలు కేటాయించాలని సంకల్పించారు.

ఇరిగేషన్‌కు లక్షించే 44 కోట్ల 60 లక్షల రూపాయలలోనూ నాగార్జునసాగర్ పాజెక్టుకు 12 కోట్లు, పోచంపాడు పాజెక్టుకు 19కోట్లు తుంగభద్ర పాజెక్టుగల కాలువలకు2కోట్ల40లక్షలు,గోదావరిబేసిన్‌కు4కోట్లు కొనసాగుతున్న మధ్యతరహా ఇరిగేషన్ పథకాలకు 3 కోట్ల 40 లక్షలు, నిజామ్‌సాగర్ ప్రాజెక్టుకు కోటి రూపాయలు; రయనేజి మరియు పరిశోధక కార్యక్రమాలకు 8 కోట్ల 60 లక్షలు; పరిశీలన పరిశోధనా కార్యక్రమాలకు 80 లక్షల రూపాయలు కేటాయించాలని సంకల్పించారు.

విద్యుచ్ఛక్తి రంగంలో శ్రీశైలం ప్రాజెక్టుకు 19 కోట్లు, దిగువసిలేరు జలవిద్యుచ్ఛక్తి పథకానికి 15 కోటు, నాగార్జునసాగర్ పవర్‌హౌస్ పథకానికి 4 కోటు కొత్తగూడెం కేంద్ర మూడవదశకు ఒక ఒక కోటి, జలిమెల జలవిద్యుచ్ఛక్తి పథకానికి 61 లక్షలు, తొర్రగూడెం కేంద్ర నాలుగవదశ కార్యక్రమానికి 17 కోటు, విజయవాడ థర్మల్ కేంద్రానికి 6 కోటు, ఎగువసిలేరు జలవిద్యుచ్ఛక్తి పథకం రెండవ దశకు 85 లక్షలు, నాగార్జునసాగర్ కుడి కాలువ జలవిద్యుచ్ఛక్తి పథకానికి 61 లక్షలు విద్యుచ్ఛక్తి సరఫరా కార్యక్రమాలకు 8 కోట్ల 00 లక్షలు, గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాలకు 8 కోట్ల 10 లక్షలు, ప్రాజెక్టుల పరిశీలనా కార్యక్రమాలకు 20 లక్షలు కేటాయించాలని సంకల్పించినట్టు ఆర్థిక మంత్రి రంగారెడ్డి చెప్పారు.

చిన్నపత్రికలకుప్రభుత్వం తోడ్పడాలని అభ్యర్థన

హైదరాబాద్, జనవరి 2 (పి టి ఐ)

దేశంలోని ఐదుపెద్దపత్రికలకు కేంద్ర ప్రభుత్వ ప్రకటనలలో 62శాతం లభింపజేసి మిగతా వేలాది పత్రికలకు 38 శాతం ప్రకటనలను పంచుతున్నారని. ప్రకటనలు విడుదల చేయడంద్వారా ప్రభుత్వం చిన్నపత్రికలకు సహాయం చాలా ముఖ్యమని నగరంలోని ఇండియన్ హెరాల్డ్ పత్రిక వ్యవస్థాపకుడు సంపాదకుడు శ్రీ రాథర్ ఏ. హరి ప్రసాద్ గత సోమవారం ఏలూరులో "స్వేచ్ఛాంత" పత్రిక అర్ధశతాబ్దంలో అడుగిడిన సందర్భంలో అధ్యక్షతవహించి ప్రసంగిస్తూ అన్నారు.

ఇక్కడ జరిగిన చిన్నపత్రికల పదవ సమావేశానికి రాష్ట్ర సమాచారశాఖ డైరెక్టర్ త్రిపాఠి రాజ్యసిద్ధి ప్రారంభోత్సవం చేశారు.

విద్యామంత్రి శ్రీ మండలివెంకటకృష్ణారావు రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. వెంకటనారాయణ పత్రికారులు కూడా ఈ సభలో ప్రసంగించారు.

కత్తితో కళ్లు పొడిచి నిద్రిస్తున్న స్త్రీ నుండి నగల అపహరణ

హైదరాబాద్, జనవరి 2

గుంటూరుజిల్లాలో చినకొండ్రుకు 11కిలోమీటర్ల దూరంలో కొండమిట్ట గ్రామంలో గత మంగళవారం రాత్రి తన ఇంటిలో నిద్రిస్తున్న నెయ్యా తనకమ్మ అనే స్త్రీని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో కళ్లలో పొడిచివేసి ఆమె మెడలోని రెండు బంగారు నెక్లెసులను అపహరించి పారిపోయారు

ఆరాత్రి పక్షపుల పాకలో నిద్రించిన ఆమె భర్త పొద్దున్నే లేచి పొయి మీదగా ఆమె పడిపోవడం చప్పుడు ఉన్నది దాసిపై ఆరాధ్య గ్రామమునసబీకు ఆ విషయాన్ని తెలియచేయగా అతను పోలీసులకు కబురుపంపాడు. దర్యాప్తు జరుగుతున్నది.

నగరంలోనేడు

సాయంత్రం 7 గంటలకు విజయనగర్ కాలనీలోని హనుమాన్ దేవాలయంలో మాజీ కలెక్టర్ శ్రీ పర్వతం వెంకటేశ్వరరావు, పొడూరి నర్సయ్యగారి ప్రసిద్ధి గాంచిన శ్రీ సి ఎస్. నరసింహారావు భక్తి తత్వంపై ప్రసంగిస్తారు

ఆయుర్వేద

"మూలికా పరిశోధన"

ఆర్యా,

ఈమధ్య పత్రికలలో స్వీతము (దోల్) చికిత్సలో విజయము సాధించినట్లుగా "మూలికా పరిశోధన బృందము వారు" కనుగొన్నట్టు ఇది "ఎకరి" మూలికతో... అని వ్రకటింపబడినది.

సరే, చికిత్సలో విజయము సాధించుచు వాగుగానే ఉంది కాని ఇది ఈ బృందము నూతనముగా పరిశోధనలో "కనుగొన్నారు" అనడం మాత్రం సమంజసంగా లేదని నా అభిప్రాయం. అంతేకాదు ఆయుర్వేద శాస్త్ర విషయములనే మధ్య పెట్టి ప్రజలకానికి భ్రమకలిగించడం, మరియు ప్రభుత్వాన్ని కూడాను.

పూర్వమెప్పుడో చరక సుశ్రుతాదార్యులు పదపది భావ ప్రకాశ నిఘంటుకారులు స్పష్టపరచి యున్నారు ఈ గ్రంథములు పాత్ర గ్రంథములు కూడాను.

శాస్త్రధారణ- శాస్త్ర పరిచయము- బావంచి - కాశుగద్ద

సంస్కృతి సోమరాజు - అవ్వజ్ఞ- వాకుచి.

హిందీ - సోమరాజు - బావచి - అకుచి.

మూలికా స్వరూపము:-

షష్ఠి బాకుచికాయళ్ళ గోవారి సర్పగో భవేత్

కృష్ణ పుష్పో గుచ్ఛఫలో దురంధర కృష్ణ విజ్ఞాన నిమంటు.

గోవారి (గవార్) గోరుచిక్కుడు రూప మనుట సుగమము.

సోమరాజు కృష్ణ బీజా బాకుచి

సుప్తనాశని

సోమవల్లి పూర్వఫలి నేపాలి కాలమేషికా॥

సంస్కృతంలోని పేరు స్వాకృతులు కిరా:

గుణము -

శ్వేతార్థ త్వకుచి మేహ కుష్ఠ

దోష తథా యోగ్రతథ

బాత సర్పహరో లేపాల్పిగ్మాశ్వేత్రి

విత్తాసనా ధా॥ ప

కృష్ణ శ్వేతార్థ అనగా బొల్లి అని పథమతకాగానే చెప్పబడి యుండగా కొత్తగా "కనుగొన్నారు" అనడం గమనార్హమైనది

ఇండియన్ వైద్యసు పెద్దలారగారిని ఇలా అయుర్వేద శాస్త్రములోని వాదని మధ్యపెట్టడంలో తమ అభిప్రాయమేమిటో పత్రికా ముఖంగా వెలిబుచ్చగలరు నిరసన వేయనలయునని కోరినాము. కాని ఇంతకాలమునకు వారి అభిప్రాయము వెలిబుచ్చలేదు. దీను కడు విచారము ఇంకను వేయి మూలికాదులపై పరిశోధనలు జరుపబడుచున్నవో అలియజేయుడాగకి శుద్ధ బూసినయెడల నా ఈ విజ్ఞప్తులు అనుచరణము [illegible] నిపుణులెరుంచుకోనగలనని మనవి

రాజమండ్రి పి గుల శంభుదాదిడ్డి

సిద్దిపేట నల్లాల దుస్థితి

ఆర్యా,

ఏడు వనిమిది సంవత్సరాల క్రితం ప్రారంభమైన నల్లాల పని చివరికి, పూర్తి అయిందనిపించి ఎట్టకేలకు రెండు మాసముల క్రితము ముఖ్యమంత్రిగారు నల్లాలకు పారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవ సమయమున నల్లాలకు నీరు అందినట్లు, ఆటంకాలు అధిగమించి వచ్చినా వాటిని నివారించి. పరుగు భవిష్యత్తు నీరు సిద్దిపేట పురజనులకు అందుతుందని. అందంతగలమని చెప్పారు. ఆ నాడు నిజంగా సిద్దిపేట పురజనులు సంతోషించారు

కాని ఈ నాడు ప్రస్తుత పరిస్థితి చాలా అధ్వాన్నంగా తయారయింది. నల్లాల నుండి నీరు వస్తుందో లేదో ఎప్పుడు వస్తుందో అవులాయో ఎవరికి తెలియదు. ఒక్కొక్కసారి రెండు మూడు రోజులు వస్తుంది. అయినా పట్టించుకొనే నాథుడేలేడు నల్లాల పైపులు పగిలిపోయి నీరు రోడ్డు పైనుండి పనిచేయడం పరిపాటి నల్లాల నుండి నీరు వచ్చినప్పుడు పతి సారి మురికి నీరు రావడం అందులో పురుగులు మరియు బురద నీరు రావడం జరుగుచుంది. అవుతూ పగిలిన పైపులలోనికి మురికి కాలువల నీరు ఎక్కువగుచుందని వినికిడి.

కాబట్టి మునిసిపాలిటీ అధికారులు, నీటి సరఫరాకు సంబంధించిన అధికారులు తగిన కృషి వహించి. మొదలు పగిలిపోయిన పైపులలోనికి మురికి కాలువల నీరు నిండకుండా జాగ్రతయించి ప్రతి రోజు నిరాటంకసమయమునకు పరిశుభ్రమైననీరు సరిపోయే పథకం పజలకు అందించగలరని మనవి చేయుచున్నాము

ఎస్ భాస్కర్

టి. హెచ్. ఎన్. రామం

సిద్దిపేట

* * *

త్రాగే నీటికి ఇబ్బంది

ఆర్యా,

మెదక జిల్లా హుడ్నాల్వర్ సంగారెడ్డికి కేవలమీటరు దూరములోగల "కుల్పూర్" గ్రామములో మంచినీటి బావి ఒకటే ఉంది అందులో కూడా నీరు సరిగా ఉండకపోవడముతో గ్రామ ప్రజల కేమి తోచక తోచక పడ్డారు కాని గ్రామములో బావులూ మోటారు సంగానీరు బావిలో ఉండవు ఇక్కడి కాలములో అసలే ఉండవు పైగా ఈ పరిస్థితి గత ఒక సంవత్సరం నుండి కొనసాగుతూనే ఉన్నది. ప్రస్తుతము గ్రామస్థులందరూ 4 కిలోమీటర్ల దూరములోగల మంజీరానదిపం నుండి ఎంతో ఇబ్బందిగా తెచ్చుకొనుచున్నారు

ప్రభుత్వముపాడు పీడ ప్రజలను దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజల చేతులకు మాన్ పడగల పాత బోరింగ్‌నే రిపేరు చేయించి గ్రామానికి మంచి నీటి కొరత తీర్చగలరని మనవి.

శేకినాసర్

డి నారాయణ

యాదగిరి

కుల్పూర్

* * *

కలగాపులగం

కవిసమ్మేళనాలు

ఆర్యా,

శాస్త్రీయ, సాంకేతికయుగంలో కూడా ఇంకా కవులు ప్రజలను విశేషంగా ఆకర్షించగలుగుతానికి కవిత్వాకళను అంటిపట్టుకున్న సుగుణాలే కారణం. కొన్నిసార్లు జీవితానుభవాలను అందంగా పొదిగికవి కొద్ది నిమిషాలలో అర్థవంతంగా అనువదించి తీస్తాడు. ఇది అతనికి కొరలు కవి సమ్మేళనాలకు హాజరవుతుంటారు కాని ఈ మధ్య "అంతా కవులమే కదా" అనే పదతిలో వినిపిస్తున్న రచనలు కొరలకు కవిసమ్మేళనాలపై విరక్తి పుట్టిస్తున్నవి.

ఇటీవల హైదరాబాద్ రేడియోస్టేషన్ నిర్వహించిన కవిసమ్మేళనంలో ఎందరో కవుల రచనలు వింటే ఈ పాటి మేరుగా రాయగలం అనుకొన్నాం. ఒక కవి రచన విన్న తర్వాత మరొకకవి ఈ రచన బాగా కుదిరింది అని మనసులో మెచ్చుకొంటే, సామాన్య శ్రోతలు ఇలా మనమెప్పుడూ రాయలేము అనుకుంటే ఆ రచనలో కవిత్వమున్నది కాస్త చమత్కారంగా మాటాడేశాడు ఏ అంశాన్నైనా ఆ పద్యం పఠించవచ్చు, వినేశ్రోతకు అర్థం కాకుండా వాసేశాడు, పతిపద నాయకుడు ఉపన్యాసాలు అనుకరించి వినిపిస్తే వాళ్ళు సామాన్య ప్రజలలో కూడా చాలా మంది ఉన్నారు. అనాది కవితలలో అయిదారుగురివి తప్ప మిగతావి అతి సామాన్యంగా ఉన్నాయి. ఈ సంగతి కవులూ, రేడియో అధికారులూ ఇకనైనా గమనించాలి. సాహిత్య విద్యలో మంచి పరిజ్ఞానముండి, ఆకర్షణీయమైన కవితలు రచించే వారినిందరినీ పదిలపరిచేసుంది ఆకాశవాణి యువకవులకు స్థానమిస్తున్న మాట నిజమే కాని అ యువకవులలోనైనా పతిభతో ఆకట్టుకొంటే వాళ్ళనే ఎన్నుకుంటే బాగుండేది. కవితాకళకు న్యాయం చేయాలనే పుద్దేశంలో ఈ మాత్రం చెప్పడానికి సాహసిస్తున్నాను.

జి. జ్ఞానేశ్వర్

హైదరాబాదు

దేశీయ వైద్యశాఖ చెస్తున్న జాప్యం

ఆర్యా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేశీయ వైద్య శాఖవారు బి. ఎ. యం. ఎస్., బి ఎస్. సి. యస్., డి ఫెస్ ఎం.ఎస్ మొదలగు డిగ్రీ డిప్లొమా కోర్సులను నిర్వహించి వీనిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆయా డిగ్రీలకు డిప్లొమాలను ఇచ్చుచున్నట్లు సాధారణముగా ఈ కోర్సులు జూన్-జూలైలలో ప్రారంభించేది వాటి కాని ఈసంవత్సరము డిసెంబర్‌నెలం పూర్తి అయినను ఇంతవరకు ప్రారంభించలేదు ప్రత్యేకముగా ఈ కోర్సు చదువుచు కోర్సులో ఎందరో విద్యార్థులు చదువుచున్నారు. కొందరు అక్కడ చదువుకొన్నారు దయచేసి ఇకనైనా దేశీయ వైద్యశాఖ అధికారులు ఈ విషయమును గమనించి అర్హులకు పత్రికలు వెంటనే ప్రారంభించాలి లేదా ఈ కోర్సులను ఎప్పుడు ప్రారంభించేదో తగు వివరములతోనూ పేపర్లలో ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను

పొన్నము సుధాకర్

జనగామ.

128 బస్సు రూటు

ఆర్యా

సీతాఫల్‌మండి నుండి మల్కాజిగిరి ద్వారా దార్మనారు వరకు బస్సు రూట్ దయచేసి ఇక్కడినుండి చిలకలగూడా చౌరస్తావరకు 3, 86, 84, 20, 46 మొదలగు నెంబర్ బస్సులలో పయనించు వారు 20 పైసలు మాత్రమే వసూలు చేయగా ఈ 128నెంబరుబస్సులో మాత్రము 25 పైసలు చొప్పున వసూలుచేస్తున్నారు

ఈ వైపరీత్యమునకు కారణమేమని విచారించగా ఇతర నంబర్ బస్సులకు అమర్‌టాకీసు రిక్వెస్ట్ స్టాప్ కాగా ఈ బస్సుకు మాత్రము సెజీ అయిందట. అందుకే ఈ వ్యత్యాసమని తెలియ వచ్చినది.

కేవలం మీదిదుకు ఒక సెజీ అని అధికారులు పకటించగా వినుచున్నాము- గాంధీ విగ్రహ సెజీ నుండి మూడు పరాంగులు కూడా సరిగా లేని ఈ అమర్‌టాకీసు కేవలం ఈ ఒక 128 రూటునకే సెజీగా గుర్తించుట ఎటు జరిగినదో తెలియపడుట లేదు-

ఈ దార్టి విషయములో ప్రజలకు కలవర్ మధ్య ఎన్నోసార్లు వాగ్యుద్ధము కూడ జరిగినది

కావున ఇతర బస్సులలో ప్రయాణించు వారి నుండి వలే ఈ 128 బస్సులోకూడ సీతాఫల్‌మండి చిలకలగూడా చౌరస్తావరకు దార్టి 20 పైసలు మాత్రమే వసూలుచేయుటకు తగు చర్య గైకొనగలరని అధికారులకు మనవి.

కె రాజన్నశాస్త్రి

సీతాఫల్‌మండి.

రాష్ట్ర దేశ సమస్యలపై పాగా సదస్సులో చర్చలు

పి.సి.సి. అధ్యక్షుడు వెంకటనారాయణ ప్రకటన

హైదరాబాద్, జనవరి 2 పిటిఐ.

దేశంలో నెలకొన్న రాజకీయ అస్థిర పరిస్థితి, కాంగ్రెస్‌పార్టీ కర్తవ్యం రాష్ట్ర సమస్యలు, దేశ విదేశాంగ విధానం, రాష్ట్రస్థాయిలో ఈ నెల 7,8 తేదీలలో నాగార్జునసాగర్‌లో జరిగే సదస్సులో చర్చనీయాంశాలుగా ఉండగలవని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ ఇవాళ ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

సదస్సుకు శ్రీ వెంకటనారాయణ అధ్యక్షత వహిస్తారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేవకాంత్ బారువా సదస్సు రెండు రోజులూ అక్కడే ఉండగలరని శ్రీ వెంకటనారాయణ చెప్పారు. సదస్సులో పాల్గొనే వారిలో కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి ఉన్నారు.

మంత్రులతోసహా సదస్సుకు వెళ్లే వారంతా బస్సులలోనే నాగార్జునసాగర్ చేరుకోగలరని పాలకొల్లులో ఈ నెల 7,8 తేదీలలో జరిగే స్వాతంత్ర్య యోధుల సదస్సుకు కాంగ్రెస్ అధ్యక్షుడు హోజరయ్యే విషయం తనకు తెలియదని శ్రీ వెంకటనారాయణ అన్నారు.

పాలకొల్లు సదస్సుకు వెళాలని కాంగ్రెస్ అధ్యక్షుడు బారువా నిర్ణయించుకొంటే ముఖ్యమంత్రి అయిన వెంట వెళగలరని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు తెలిపారు.

సికిందరాబాదులోని గుజరాతి హాలులో ఈ నెల 1న రోటరీ క్లబ్ రజతోత్సవ సభలో పసంగిస్తున్న ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి (ఎడమ నుండి కుడికి) ముందు వరుస:- శ్రీయుతులు జనార్దన్, ఎస్. ఆర్. విజయకర్ ఆర్. పి. లాహోటి, డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి, కేశవలాల్ అథియా, ఆర్. ఎస్. అగర్వాల్ మాజీకర్ కె. రామమోహనరావు, ఎస్. కె. మెహతా, జగన్నాథ అగర్వాల్, వెనుక వరుస:- శ్రీయుతులు ఎమ్. డి. వర్మ, కె ఆర్. విష్ణు, వాసుదేవనాయక్‌లను కూడా చూడవచ్చు

మిగులుభూమి అప్పగించి పాగపుల్లారెడ్డి ఆదర్శం

హైదరాబాద్, జనవరి 2 (పి. టి. ఐ.)

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభా పార్టీ కార్యదర్శి శ్రీ పాగపుల్లారెడ్డి గరిష్ఠ పరిమితికిమించిన తన భూమిని ప్రభుత్వానికి అప్పగించారు

భూపరిమితుల గరిష్ఠ పరిమితి విధింపు కొత్త చట్టం నిన్నటినుండి అమలులోనికి వచ్చింది 1976 జనవరి 2 వరకు తమ తమ భూపరిమితుల వివరం తెలుపుతూ పరిమితికి మించిన భూములు ప్రభుత్వానికి తమంతట తామే అప్పగించడానికి భూస్వాములకు సమయం ఇచ్చారు

శ్రీ పుల్లారెడ్డికి మొత్తం 65 యకరాల భూమి ఉండేదని 20 యకరాలు తాను ఉంచుకొని మిగిలిన 45 యకరాలు ప్రభుత్వానికి అప్పగించారని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ ఇవాళ పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు

శ్రీ పాగ పుల్లారెడ్డి వెంకోల్పిన ఆదర్శాన్ని ఇతర కాంగ్రెసేతరులు కూడా పాటించాలని ఆయన కోరారు

నిజామాబాద్ అంబేడ్కర్ యువజన సంఘం

నిజామాబాద్, జనవరి 2

అంబేడ్కర్ యువజన సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ బి. జారికం అధ్యక్షతన జరిగింది. సంఘం కార్యదర్శి వార్షిక కార్యకలాపాల నివేదికను సభకుసమర్పించారు వార్షిక ఆదాయ వ్యయములు ఆమోదించారు. ఈ కింది కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది.

అధ్యక్షుడు: శ్రీ ఆర్. బి. పోచయ్య ఉపాధ్యక్షులు; శ్రీ ఎస్ రాజేశ్వర్, కార్యదర్శి శ్రీ దనరాజ్, నిర్వాహక కార్యదర్శి, శ్రీ షహీద్ సంయుక్త కార్యదర్శులు శ్రీ సంజీవరావు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, కోశాధికారి శ్రీ భాస్కర్ కార్యనిర్వాహక సభ్యులుగా శ్రీయుతులు శ్రీ గంగాధర్, పాపయ్య, జి.గంగాధర్, సాయిలు, లక్ష్మణ్, లింగేశ్వర్, చిన్నన్న, ఉదయ్య, డి.గంగాధర్, దీనదయాల్, దుర్గయ్య, సదాశివ్ ప్రభృతులు ఉన్నారు

ఉన్నవ లక్ష్మీనారాయణ 97వ జయంతి

హైదరాబాద్, జనవరి 2

ప్రముఖ స్వాతంత్ర్యతయోధుడు, సంఘ సంస్కర్త, బాసర్ "మాలపల్లి" నవలా రచయిత స్వర్గీయ ఉన్నవ లక్ష్మీనారాయణ 97వ జయంతి ఉత్సవాలు ఇక్కడి చిక్కడపల్లిలోని ఆంధ్ర విద్యాలయం హైస్కూలు ఆవరణలో ఈనెల 1 నుండి మూడురోజులపాటు జరుపుతున్నారు

నేడు జరిగినసభకు నాటక కళపై విదేశాలలో శిక్షణ పొంది వచ్చిన ప్రముఖ నటుడు శ్రీ ఎ. ఆర్. కృష్ణ అధ్యక్షత వహించారు

శ్రీ నగ్నముని ప్రభృతులు సభలో ప్రసంగించారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఈ మూడురోజులు ఆంధ్ర విద్యాలయం ఆవరణలో 50 మంది కళాకారులు పాల్గొనే మాలపల్లి నాటకాన్ని ప్రదర్శిస్తున్నారు.

హింద్ మజ్దూర్ సభతో సోషలిస్టుపార్టీ తెగతెంపులు

కాలికోట్, జనవరి 2 (పి. టి. ఐ)

సోషలిస్టు పార్టీ హింద్ మజ్దూర్ సభతో తెగతెంపులు చేసుకొన గలదని పార్టీ చైర్మన్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేడిక్కడ పకటించారు.

సోషలిస్టు పార్టీ జాతీయ మహాసభ నిన్న అర్ధ రాత్రి రాజకీయతీర్మానం ఆమోదంతో ముగిసింది

నాలుగు రోజులు జరిగిన మహాసభలో పార్టీ నియమావళిలో కొన్ని సవరణలు చేశారు.

మహాసభ పరిసమాప్తి అనంతరం శ్రీ ఫెర్నాండెజ్ నేడిక్కడ ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో మాటాడుతూ హింద్ మజ్దూర్ సభ (హెచ్. యిం. యస్) నాయకత్వం కాంగ్రెస్‌వాదుల చేతులలోనికి వెళ్లిపోయిందని దాని స్వాధీనపరచుకోవాలన్న తలంపు తమకు లేదని అన్నారు

హింద్ మజ్దూర్ సభ లోగడ సోషలిస్టు పార్టీకి అనుబంధ సంస్థగా ఉండేది

పార్టీ బేడ్ యూనియన్ కార్మికుల సమావేశం ఉత్తరలోజరుగగలదని అందులో "సోషలిస్ట్ బేడ్ యూనియన్ సెంటర్" ఏర్పాటు జరుగ గలదని ఆయన ప్రకటించారు.

తిరుపతిలో హిందూధర్మ మహా సమ్మేళనానికి చురుకుగా సన్నాహాలు

హైదరాబాద్ జనవరి 2

తిరుపతిలో ఈనెల 22, 23 తేదీలలో ధర్మోద్ధారక శ్రీ మాధవ విద్యారణ్యస్వామి వారి పేరున కళాశాల స్థలములో ప్రత్యేకంగా ఏర్పాటు చేసున్న "విద్యారణ్య నగర్"లో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హిందూధర్మ మహాసమ్మేళనం జరుగుతుంది

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 20 వేల మంది ప్రతినిధులు ఈ సమ్మేళనానికి హాజరౌతున్నారు

18 సంవత్సరాలపైబడిన వయస్సుగల హిందూస్త్రీలు పురుషులు ప్రతినిధిత్వసుంకముగా 11 రూపాయలు చెల్లించి ఈసమ్మేళనానికి ప్రతినిధులుగా హాజరు కావచ్చును

ప్రతినిధులందరూ 21 రాత్రి 9గంటలలోగా తిరుపతి చేరుకొని ప్రతినిధిత్వసుంకము చెల్లించిన రసీదు చూపించి ప్రతినిధిత్వ బ్యాడ్జీలను పొందవలసియుంటుంది

ప్రతినిధులందరికి 21 రాత్రి, 22 ఉదయము, రాత్రి 23 ఉదయము రాత్రి మొత్తము అయిదుపూటల భోజనఏర్పాటు మాత్రం సమ్మేళన నిర్వాహక సంగమే చేసుంది, వసతి సౌకర్యంకూడా ఏర్పాటు చేసుంది.

కాఫీలు, ఉపహారాలు కావలసినవారు స్వంతఖర్చులపై వాటిని పొందేటు వీలుగా క్యాంటీన్‌లు ఏర్పాటు చేసారు

నగరంనుండి, వివిధ జిల్లా తాలూకా కేంద్రాలనుండి కూడా ఈ సమ్మేళనం సందర్భంగా తిరుపతికి టూరిస్టు బస్సులు ఏర్పాటుచేశారు. కేవలం తిరుపతి సభలకు మాత్రమే వచ్చి తిరిగి వెళ్ళగోరువారు ఒక్కొక్కరూ 60 రూపాయల ఖర్చుతో సరిపెటుకొనే వీలుంటుంది.

సమ్మేళనం సమాప్తమైన తర్వాత 24వ తేదీన ఉదయం4గంటలనుండిసాయంత్రం 6 గంటలవరకు సమ్మేళన ప్రతినిధులకు తిరుపతి వేంకటేశ్వరుని ధర్మ దర్శనానికి ప్రత్యేకమైన ఏర్పాటు చేశారు.

ఈ సమ్మేళనంలో ముఖ్యంగా దేవాలయ ధర్మకర్తల సమావేశం విద్యార్థులు ఉపాధ్యాయుల సమావేశం సాధు, సన్యాసుల సమావేశం మహిళాసమావేశం యువజన సమావేశం అనే ఐదు సమావేశాలు జరుగుతాయి

హిందువులలో ప్రాథమిక సమైక్యత పరమమానవతా భావమే హిందూత్వము హిందువులలో హిందూసమాజంలో అంటరానితనాలు, అస్పృశ్యతా, ఆదర్శ హిందూ గృహము అనే అంశాలపై ఉపన్యాసాలు జరుగుతాయి

ఈ సమ్మేళనం సారథ్య సంఘంలో అధ్యక్షుడుగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ శ్రీ సి.అన్నారావు, ఉపాధ్యక్షులుగా చిత్తూరుజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ భారతాసి రామస్వామిరెడ్డి, హైదరాబాద్ ప్రముఖులు శ్రీ కొత్తూరి సీతయ్యగుప్త, ప్రధాన కార్యదర్శిగా మాజీ మంత్రి శ్రీ ప్రకాశరెడ్డి సభ్యులుగా మాజీమంత్రి శ్రీ రామచంద్రరావు కాంగ్రెస్, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ శ్రీ రాజాద సత్యనారాయణ, ప్రముఖ పండితులు శ్రీ ఖండేరావు ఇతర్లు శ్రీ దివాకర్ల వేంకటావధాని ప్రముఖ వక్తలు శ్రీయుతులు అలూరి వీరేశలింగం గుప్త, చగన్‌లాల్ విజయవర్గి, బోకరిలాల్ కపాడియా బృందానన్‌లాల్ పిట్టి ప్రభృతులు ఉన్నారు

పరిషత్ అధ్యక్షుడు శ్రీ భగవత్‌సింగ్ రాజా, సింధియా రజమల్ బాలాసాహెబ్ దేవరస్ ప్రభృతులు హాజరౌతున్న ఈ సమ్మేళనాన్ని శ్రీ శృంగేరి శంకరాచార్య ప్రారంభోత్సవం చేసారు

స్వామి చిన్మయానంద ఈ కార్యక్రమాలకు మార్గదర్శకం వహిస్తున్నారు

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు సహాయ సహకారాలు అందజేస్తున్నారు

శనిగ్రహానికి పయనిస్తున్న పయొనీర్ వ్యోమనౌకలు

వాషింగ్టన్, జనవరి 2

భూమి కాకుండా మరే ఇతర గ్రహం మీద వెలా పాలకోటి ఉన్నదా లేదా అన్న ప్రశ్న మానవుడు అదిమకాలంలో గుహలలో గడిపిన నాటినుంచి మతవిని వేధిస్తున్నది. అనతికాలంలోనే మానవులు ఈ రహస్యం తెలుసుకొనగల అవకాశం కనపడుతున్నది.

అమెరికన్ వ్యోమనౌక-పయొనీర్-11 గత డిసెంబరు 8న బృహస్పతి గ్రహం పక్కనుంచి దూసుకుపోయింది. అక్కడనుంచి ఆ గ్రహం ఫొటోలు తీసి పంపించింది. ఈ ఫొటోలలో కనుపించేది రసాయనిక జీవపదార్థాలని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. ఆ ఫొటోలన్నిటిలోనూ నారింజరంగు పొరలు కనబడుతున్నాయి. బృహస్పతి గ్రహం మీద ప్రాణికోటి ఉండగల అవకాశాన్ని ఈ రంగు పొరలు సూచిస్తున్నాయి. బృహస్పతి గ్రహం సౌర వ్యవస్థలోని గ్రహాలన్నిటిలోనూ పెద్దది.

బృహస్పతి గ్రహ (గురుగ్రహ) వాతావరణంలో అమ్మోనియా, మీథేన్, ఉదజని, నీరు ఉన్నాయనేది తెలిసిన విషయమే మన భూమి మీద 400 కోట్ల సంవత్సరాలుగా ప్రాణికోటి పుట్టుకకు ఈ రసాయన పదార్థాలే కారణమని భావించబడుతున్నది భూమి మీద లేబొరేటరీలో గురు గ్రహ వాతావరణం వంటిదానిని సృష్టించి జీవాణువు ఉత్పత్తి చేయగలిగారు.

గెలీలియో మొదట దూరదర్శిని ద్వారా గురు గ్రహాన్ని చూడగలిగినదాటి మానవుడు ఈ గ్రహం గురించి సేకరించిన గలిగిన దానికంటే ఎక్కువ సాంకేతిక సమాచారాన్ని ఈ అమెరికన్ వ్యోమనౌక సేకరించి పంపించింది. అయితే గురు గ్రహం మీద ప్రాణికోటి ఉందా, లేదా అని నిర్ధారణగా చెప్పటానికి ఇంకా కొంత సమాచారం లభించేవరకు వీలుకాదు

పయొనీర్-11 గురుగ్రహానికి 26,000 మైళ్ళ దేరువగా దాని ప్రక్కనుంచివెళ్ళింది ఇది గంటకు 32,000 మైళ్ళ వేగంతో పయనించే అణుశక్తిచోదిత వ్యోమనౌక. ఇది 20 నెలలు 62 కోట్ల మైళ్ళ పయనించిన మీదట గురు గ్రహాన్ని దాటివెళ్ళింది.

దీని కంటే ముందు మరొక అమెరికన్ వ్యోమనౌక పయొనీర్-10 1973 డిసెంబరు 3న అంటే సరిగా ఒక సంవత్సరం ముందు ఇట్లానే గురుగ్రహం ప్రక్కనుంచి వెళ్ళింది. అది 21 నెలలు పయనించి గురు గ్రహానికి 81,000 మైళ్ళ ఎడంగా దానిని దాటిపోయింది

ఈ రెండువ్యోమ నౌకలు మరే మానవ నిర్మిత వ్యోమ నౌకలకంటేకూడా వేగంగా పయనిస్తున్నాయి. ఉదాహరణకు అపోలో వ్యోమనౌకలో భద్రపరిచిన వస్త్రాలు వెళ్ళటానికి దాదాపు మూడు రోజులు పట్టింది. మరో పయొనీర్ నౌకలు 11 గంటలలోనే అంతదూరం వెళ్ళగలిగాయి.

అంతేగాదు మరే మానవ నిర్మిత వ్యోమ నౌకలు వెళ్ళనంత దూరం పయొనీర్ నౌకలు వెళ్ళుతున్నాయి. ప్రస్తుతం ఇవి రెండూ సౌరగ్రహంవెపుగా పయనిస్తున్నాయి. పయొనీర్-10, 1976లో శనిగ్రహపు ప్రదక్షిణ కక్ష్యను దాటిపోతుంది ఆ తరువాత కూడా 1980 వరకు దానికి భూమితో సంబంధాలు ఉంటూ వే ఉంటాయి అన్నదే అది భూమికి 200కోట్ల మైళ్ళ దూరం దాటిపోతుంది. అంతదూరం నుంచి కూడా అది భూమికి సమాచారం పంపగల్గుతుంది అప్పుడిదియు రెండవ గ్రహం వెనుకవెపునకు పోతుంది. ఇక, పయొనీర్-11 వ్యోమనౌక 1979లో శనిగ్రహాన్ని దాటిపోతుంది.

ఇతరగ్రహాలలో పాలకోటి ఉన్నదో లేదో ఇదమిద్ధంగా తేలటానికి పరిశోధన కాలం పడుతుంది అయితే ఈ రెండు పయొనీర్ వ్యోమనౌకలు మనిషి ఇతర గ్రహాలకు చేరుకోగలడన్న ఆశను ఇవి కల్గించాయి.

నవజ్యోతి కళా సమాఖ్య

హైదరాబాద్, జనవరి 2

నవజ్యోతి కళా సమాఖ్య సర్వసభ్య సమావేశం జమీస్తాన్‌పూర్ ప్రభుత్వోన్నత పాఠశాలలో ఇటీవల శ్రీ ఎ. పెంటయ్య అధ్యక్షతన జరిగినది.

నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ ప్రభాకర్ యాదవ్, ఉపాధ్యక్షుడుగా శ్రీ దేవదత్త, శ్రీ హనుమంతరావు కార్యదర్శిగా శ్రీ కావ్యసుధ ఎన్నికైనారు.

వేములవాడ సమితి ప్రగతిపై సావనీరు

వేములవాడ, జనవరి 2

వేములవాడ పంచాయతి సమితి గత 15సంవత్సరాల్లో సాధించిన ప్రగతిగూర్చి ఒక సావనీరును ప్రచురించాలని ఇటీవల శ్రీ సి. హెచ్. భగవంతరావు అధ్యక్షతన జరిగిన స్థాయి సంగం తీర్మానించినది.

మాణిక్యాపూర్‌లో సాంస్కృతిక ఉత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

మంజూరాబాద్, జనవరి 2

"జనసాహితి" సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యాన తాలూకాలోని మాణిక్యాపూర్ గ్రామంలో నిన్న "సాంస్కృతికోత్సవం" జరిగినది

సాంస్కృతిక ప్రదర్శనద్వారా నిరక్షరాస్యులకు నేటి సామాజిక పరిస్థితిపట్ల అవగాహన పెంపొందించుటకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో జనసాహితి కన్వీనరులు శ్రీ ఎన్. వెంకటస్వామి, శ్రీ కె. ప్రకాశ్, ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. వెంకటేశ్వర్లు ప్రసంగించారు.

గయానాతో సాంస్కృతిక ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 2

గయాన భారతదేశాల మధ్య కుదిరిన సాంస్కృతిక-ఒప్పందంపై గతనెల 30వ తేదీన జార్జిటవున్‌లో సంతకాలు జరిగాయి. గయానా తరపున గయానా ప్రభుత్వ విదేశ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ ఎస్. ఎస్. రాంఫాల్, భారతదేశం తరపున భారత హైకమీషనర్ డా. గోపాల్‌సింగ్ సంతకాలు చేశారు. ఉభయదేశాలలోని విశ్వవిద్యాలయాలు, సాంకేతిక, వైజ్ఞానిక, శాస్త్ర, కళాధ్యయన సంస్థలమధ్య సహకారం పెంపొందింప చెయ్యడానికి ఇందువల్ల వీలుకలుగుతుంది. భారత ప్రతినిధులు, గయానా ప్రతినిధులు భారతదేశాన్ని సందర్శించడానికి, సాంస్కృతిక, విద్యావిజ్ఞానిక శాస్త్ర, కళా రంగాలలో పనిచేసే అభ్యర్థులకు విద్యార్థులకు ఎదురయ్యే లక్ష్యాలు ఉపకార వేతనాలు మంజూరు చెయ్యడానికి కూడా ఇందువల్ల వీలుకలిగింది.

భూస్వామ్యవిధానంద్వారా శక్తివంతమైనప్రజాఉద్యమం

వ్యవసాయ కార్మిక కార్యకర్తల రాజకీయ పాఠశాలలో పి. సుందరయ్య ఉద్ఘాటన

కొత్తపల్లి, జనవరి 2

వ్యావసాయిక విప్లవానికి భూమిసమస్య ఇరుసులాంటిదని, పరాన్నభుక్కుల చేతుల్లోంచి మొత్తం భూమిని లాగి భూమిలేని వ్యవసాయ కార్మిక, పేదరైతులకు పంచినప్పుడే భూస్వామ్య విధానం రద్దు అవుతుందని. గ్రామీణ పేదలపై సాగుతున్న దోపిడీ నిర్మూలనకు, జనతా ప్రజాతంత్రాన్ని సాధించేందుకు అది తోడ్పడుతుందని, అందుకు మార్క్సిస్టు దృక్పథంతో తగినఎత్తుగడలనుఅవలంబించిగ్రామీణప్రజాపుద్యమాన్ని శక్తివంత మైనదిగా పరిపక్వ అవశ్యకత వుందని ఇక్కడ జరుగుతున్న రాష్ట్ర వ్యవసాయ కార్మిక 'సంగ కార్యకర్తల రాజకీయ పాఠశాలలో భారత కమ్యూనిస్టుపార్టి (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య ఉద్ఘాటించారు. వివిధ జిల్లాలనుండి తాలూకా, జిల్లా స్థాయి కార్యకర్తలు 200 మంది ఈ పాఠశాలకు హాజరయారు. పాఠశాల జనవరి 2వ తేదీ వరకు జరుగుతుంది

డిసెంబర్ 27 వుదయం శ్రీ సుందరయ్య, అరుణ పతాకం ఆవిష్కరించటంతో పాఠశాల ప్రారంభమైంది. మొదట ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంగ ప్రధాన కార్యదర్శి శ్రీ యల్. బి గంగాధరరావు మాటాడుతూ 1974లో 800 గ్రామాలో 84 వేల సంగ సభ్యత్వం చేర్పించటంజరిగిందని వందలాది గ్రామాల్లో దళంవారిగా కూలిరేటు, పాలేర్ల జీతాల పెంపుకోసం, భూమికోసం మున్నగు సమస్యలపై గణనీయంగా వుద్యమం సాగించబడిందని ఈ వుద్యమం ఆందోళన స్థాయి నుండి పోరాట స్థాయినందుకోటంతో ఒకమలుపుదశలో కార్యకర్తల వర, రాజకీయ చైతన్య స్థాయిని మరింత పెంపొందింపచేసేందుకు జరుగుతున్న ఈ పాఠశాలకు ఎంతో ప్రాముఖ్యత కలదని అన్నారు

పిమ్మట శ్రీ పి. సుందరయ్య గ్రామీణ ఆర్థిక పద్ధతులు, వ్యవసాయిక విప్లవం మున్నగు పాఠ్యాంశాలను బోధించారు ఇలా అన్నారు. ఆదిమ కాలంలో తెగల సమాజం ఉన్నత కాలం భూమి వ్యక్తిగత ఆస్తిగాలేదు రాజుల పరిపాలనలో కూడా భూమి అతనిదేతిలో లేదు. అందరికీ భూమిమీద హక్కుండేది. తెగల తరువాత భూస్వామ్య దేశాలలో ఇంకో పద్ధతిలో ఈ పరిణామం జరుగుతూ వచ్చింది. దాదాపు బిటిష్‌వారువచ్చి పెత్తనంచేసారు. పద్ధతి ప్రవేశపెట్టేవరకు భూమి వ్యక్తిగత ఆస్తిగా ఉండేదికాదు. ఆ తర్వాత భూమి కొద్ది మంది పరాన్నభుక్కుల చేతులో కేంద్రీకృతమైంది. ఇది గ్రామీణ పేదల పురోభివృద్ధికి ప్రజాస్వామ్యానికి పెద్ద అటంకంగా తయారైంది కనుక ఈ భూస్వామ్యవిధానాన్ని సమూలంగా రద్దు చేయనిదే ఏ సమస్యా పరిష్కారం కాదు. ఇందుకై సాగే పోరాటంలో మధ్య తరగతి రైతాంగాన్ని కలుపుకొని రావాలి. వీలైనంత వరకూ ధనికరైతులు కనీసం తటస్థంగా ఉండేట్లయినా కృషి చేయాలి. ఈ భూమిపై హక్కు నాది అనే నవ చైతన్యాన్ని గ్రామీణ పేదలలో కలిగించాలి. ఈ విధంగా భూస్వామ్య వర్గాన్ని వేరు చేసి దెబ్బ కొట్టాలని ఆయన వివరించారు

అభినవ కళాసాహితి సమావేశం

హైదరాబాద్, జనవరి 2

అభినవ కళాసాహితి ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ (ఆదివారం) సాయంత్రం 4 గంటలకు లాల్‌దర్వాజ మహాకాళీ దేవాలయ ఆవరణలో నందితిమ్మన రచించిన "పారిజాతాపహరణము"పైన ఉపన్యాస కార్యక్రమం జరుగుతుంది శ్రీమతి కె విజయలక్ష్మీదత్తా తేయ ప్రధానవక్త శ్రీ టి. వి ఆర్. కె. సుబ్బారావు అధ్యక్షులు శ్రీ వేదగిరిరావు ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

ఒరిస్సా గవర్నర్ శ్రీ మీర్ అబ్బార్ అలీఖాన్ కళాకారిణి చిత్రపటాన్ని ఆవిష్కరించిన అనంతరం ఎగ్జిబిషన్ సొసైటి సభ్యుడు. చిత్రపటాన్ని తయారు చేసిన కళాకారునితో కలసి రూపొందుతున్న ఛాయాచిత్రం.

బొల్లారం యువజన సంఘ ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, జనవరి 2

నిర్మాణాత్మక కార్యక్రమాల్లో యువజనులు ప్రధాన పాత్ర వహించాలని ప్రభుత్వము అమలు జరుపుతున్న అభ్యుదయ కార్యక్రమాలకు భాగస్వాములు కావాలని వేములవాడ పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ సి హెచ్. భగవంతరావు వేములవాడ పంచాయతీ సమితిలోని బొల్లారము యువజన సంగము ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటైన బహిరంగ సభలో యువకులకు హితవు చెప్పారు.

యువజన సంగానికి ప్రారంభోత్సవము చేసిన వేములవాడ సమితి మండలాభివృద్ధి అధికారి శ్రీ ఎస్. సత్యనారాయణనాయుడు ఈ సందర్భంగా మాటాడుతూ యువజన సంగము తన గ్రామాభివృద్ధికి కృషిచేసి ఆదర్శప్రాయముతో యా పొంచాలని హితవు చెప్పారు.

యువజన సంగము అధ్యక్షుడు శ్రీ పి. రామిరెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామానికి పాఠశాలభవనము హన్మాజిపేట గ్రామాన్ని కలుపుతూ రహదారిని నిర్మించ వలసిన దిగా విజ్ఞప్తి చేశారు

సర్పంచు శ్రీ టి. నారాయణ మాట్లాడుతూ బొల్లారము గ్రామ జనాభా తక్కువగానే వున్నా స్వయంకృషితో గ్రామపంచాయతి భవనాన్ని నిర్మించుకున్న గ్రామమని అభినందించారు

అంతకుపూర్వము వేములవాడ సమితి అధ్యక్షులు శ్రీ సి. హెచ్. భగవంతరావు గ్రామ పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు గ్రామ పురజనులు అధ్యక్షులు వారికి గ్రామ ముఖ్య వీధులగుండా పురేగించారు.

నిజామాబాదు జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల కార్యవర్గం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జనవరి 2

తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల వార్షిక సభ యిటీవల స్థానిక యన్. జి ఓస్ హోమ్‌లో సెంట్రల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ బి. ఓదయ్య అధ్యక్షతన జరిగింది.

1975, 1976 రెండు సంవత్సరములకై కింది కార్యవర్గం ఎన్నుకోబడింది:

గౌరవ అధ్యక్షులు శ్రీ వి రాజారాం, అధ్యక్షులు శ్రీ బి. సాంబయ్య, సంయుక్త అధ్యక్షులు శ్రీ యన్. గోపాల్, ఉపాధ్యక్షులు శ్రీయుతులు యమ్. ఎ సత్తార్, ఎ రాజయ్య, జి. మల్లయ్య, యం ఎ రసూల్. ప్రధాన కార్యదర్శి శ్రీ షేక్ హుస్సేన్, సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు సాయిలు, షేక్ మహమూద్ జి. సాయన్న, అర్గనైజింగ్ సెక్రటరీలు శ్రీయుతులు బి బాలమల్లయ్య మహ్మద్ యాసిం, వి. పటు, సాంస్కృతిక కార్యదర్శి శ్రీ కె నారాయణ పబ్లిసిటి కార్యదర్శులు శ్రీయుతులు ఆర్ భగవాను, ఆర్. భగవంతం, చిన్నయ్య, కె ధర్మయ్య కోశాధికారి శ్రీ కె. గంగారామ్.

లటుపల్లిలో పన్నులు పూర్తిగా వసూలు

మహబూబ్‌నగర్, జనవరి 2

మహబూబ్‌నగర్ జిల్లా లటుపల్లి గ్రామంలో పన్నులనుమినహాయించి నూరుశాతం వసూలు చేసినట్లు సర్పంచ్ శ్రీ ఎన్. రామారావు తెలియ చేస్తున్నారు.

సిరిసిల్ల తాలూకా వీరశైవ మహాసభ

వేములవాడ, జనవరి 2

సిరిసిల్ల తాలూకా వీరశైవ మహాసభ ఎన్నికలు ఇటీవల జరిగాయి దిగువవారు ఎన్నికైనారు

అధ్యక్షులు శ్రీ కె శివయ్య ఉపాధ్యక్షుడు శ్రీ పరమేశ్వరయ్య కార్యదర్శి శ్రీ జి చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి శ్రీ శివలింగం, కోశాధికారి శ్రీ ఎం. వీరేశం.

మానవతా యువజన సంఘం ఏర్పాటు

హైదరాబాద్ జనవరి 2

హనుమాన్ టేకిడి, బాస్తుప్యులు కలిసి మానవతా యువజన సంఘం అను పేరుతో ఒక సంస్థను నాపించారు ఈ కింది వారు ఎన్నికైనారు

అధ్యక్షులు శ్రీ రాజ్‌రతన్, ఉపాధ్యక్షులు శ్రీ రవీందర్‌గౌడ్, కార్యదర్శి శ్రీ పి [illegible]స్వామి, సహాయ కార్యదర్శి శ్రీ [illegible]శేఖర్, కోశాధికారి శ్రీ యు[illegible]కిసింగ్, సలహాదారు శ్రీ యన్. మోహన్‌మోహన్.

కార్యవర్గ సభ్యులు: శ్రీ కె. జ్ఞానేశ్వర్, శ్రీ యన్ యాదగిరి, శ్రీ పి రామ్‌పూర్‌కర్, శ్రీ యమ్ విశ్వేశ్వర్‌కుమార్, శ్రీ సి. శంకర్, శ్రీ సి రమేష్, యన్ శేషుగోపాల్, శ్రీ సి. సత్యనారాయణ, శ్రీ జి సుధాకర్, శ్రీ యన్. చంద్రప్రకాశ్.

రాయల్ లేబరేటరీస్ కార్మికులకు జీవనోపాధి కల్పించాలని విజ్ఞప్తి

హైదరాబాద్ జనవరి 2

రాష్ట్ర విధానపరిషత్ సభ్యుడు, ఎ పి. టి. యు సి-కార్యదర్శి శ్రీ కె ఎల్. నరసింహారెడ్డి నేడొక ప్రకటన చేస్తూ నగరంలోని రాయల్ లేబరేటరీస్ లైసెన్స్ రద్దు ఫలితంగా గత సెప్టెంబర్ నుండి ఆ సంస్థ కార్మికులు లే ఆఫ్ చేయబడి సంపాదన లేక, తిండి లేక మలమల మాడి పోతున్నారని, ప్రభుత్వమే ఆ ఫ్యాక్టరీని చేపట్టి అందలి కార్మికులకు తిరిగి జీవనోపాధి కల్పిస్తూ ప్రజలకు లోక ధరలో మందులు లభింపజేయాలని కోరారు

ప్రభుత్వం ఆ ఫ్యాక్టరీ యజమానిపై తీసుకున్న చర్య కార్మికుల తొలగింపుకు కారణమౌతున్న విషయం ప్రభుత్వం విస్తరించరాదని ఫ్యాక్టరీ త్వరలో తిరిగి ప్ర[illegible]లంబించేందుకు తగుఏర్పాటుచేయాలని [illegible]మ హేంద్ర విజ్ఞప్తి చేశారు.

మెడికల్ అసోసియేషన్ రాష్ట్రశాఖకు బహుమతి

హైదరాబాద్, జనవరి 2 (పి. టి. ఐ)

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ శాఖ 1973-74 సంవత్సరానికి దేశమంతటిలోకి ఉత్తమశాఖగా ఎంపికైనది

గత డిసెంబరు 25 న కలకత్తాలో అసోసియేషన్ స్వర్ణోత్సవాలుజరిగినప్పుడు ఆంధ్ర ప్రదేశ్ శాఖకు రోలింగ్ షీల్డు బహుకరించారు

అసోసియేషన్ రాష్ట్రశాఖ మహాసభ ఈ నెల 11, 12 తేదీలలో శి

రాష్ట్రంలో వచ్చేనెల జయప్రకాశ్ పర్యటన

హైదరాబాద్, జనవరి 2 (పి టి ఐ)

సర్వోదయనాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ, ఆంధ్రప్రదేశ్ కమిటీనాయకులు, కర్నాటక - తెలంగాణ దక్షిణరాష్ట్రాలలోను ఫిబ్రవరి రెండవ వారం నుండి 18రోజులపాటు పర్యటిస్తారు. అఖిల భారత సర్వసేవా సంఘం అధ్యక్షుడు శ్రీ భాగ్ చంద్ కుల్లా ఈ విషయం వెల్లడించారు.

జయప్రకాశ్ నారాయణ ఇక్కడికి తన్నివత్తుడు రెండు లక్షల రూపాయలు పోగు సమర్పించాలని ప్రతిపాదించారని ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి కార్యదర్శి శ్రీ మురళీ శర్మ చెప్పారు.

సర్వోదయ నాయకులు ఒక్కొక్క జిల్లాలో మూడేసి రోజులు పర్యటిస్తారని శ్రీ భాగ్ చంద్ చెప్పారు.

జిల్లాల పర్యటనలో శ్రీ భాగ్ చెంచు మూర్తి, శ్రీ పి తిమ్మారెడ్డి, శ్రీ సురభి శత్రుఘ్నుడా ఉన్నారు. బీహార్ ఉద్యమాన్ని గూర్చి ప్రజలకు తెలియచేయడం, బీహార్ ఉద్యమానికి నిధులు సేకరించడం, ఇక్కడి పరిస్థితులను అధ్యయనం చేసుకోవడం- ఆ పర్యటనలక్ష్యాలని ఆయన అన్నారు.

శ్రీ జయప్రకాశ్‌